# సంగారెడ్డిలో వ్యక్తి అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, నవంబరు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని అయ్యప్ప కాలనీకి చెందిన యువకుడు నాయికోటి ప్రవీణ్ (34) అదృశ్యమైనట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ యస్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఇన్స్‌పెక్టర్ కథనం ప్రకారం... ఫ్లిప్‌కార్డు కొరియర్ బాయ్‌గా విధులు నిర్వహిస్తున్న నాయికోటి ప్రవీణ్ ఈ నెల 21న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పా పెట్టకుండా బయటకు వెళ్లిన ప్రవీణ్ రాత్రికి ఎంతకూ ఇంటికి తిరిగిరాలేదన్నారు. ప్రవీణ్ ఆచూకి కోసం బంధువులు, స్నేహితులు, సన్నిహితుల వద్ద వేతికినా ఆచూకి కానరాలేదన్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యురాలు ప్రియాంక ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదృశ్యమైన వ్యక్తి ప్రవీణ్ ఆచూకి కానవస్తే టౌన్ పోలీసు ఠాణా 08455-276333, ఇన్స్‌పెక్టర్ 8712656718లకు సమాచారం అందించాలని ఇన్స్ పెక్టర్ శ్రీధర్‌రెడ్డి వివరించారు.




## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానాలు


జరిమాన విధిస్తున్న మున్సిపల్ అధికారులు

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 23,ప్రభాతవార్త:** ప్రభుత్వం నిషేదించిన ప్లాస్టిక్ కవర్లు వినియో గిస్తే నిభంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని సంగారెడ్డి మున్సిపాలిటి సానిటరి ఇన్స్‌పెక్టర్ సైదులు అన్నారు. బుధవారం సంగారెడ్డి లో స్పషల్ డ్రైవ్ నిర్వహించి నిషేదించిన ప్లాస్టిక్ మనియోగిస్తున్న వారికి మూడువేల రుపాయాలు జరి మాన విధించినట్లు ఆయన తెలిపారు.వారి నుండి 20కెజిల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. సానిటరి ఇన్స్‌పెక్టర్ సైదులుతో పాటు, ఎస్‌డబ్ల్యూఎమ్ వెంకట్‌నాయక్, ఎఇ వీరేశం, శ్రీధర్, జవాన్లు అంబాజి,శివలు పాల్గొన్నారు.


తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ ముఖ చిత్రం గురించి వివరిస్తున్న ఎస్‌బిఎం ప్రైమో ట్రైనర్ లక్ష్మికాంత్‌షిండే

## తిమ్మాపూర్‌ను సందర్శించిన సెంట్రల్ బృందం

### స్వచ్ఛ భారత్ మిషన్ ప్రణాళిక రూపకల్పన

**జగదేవ్‌పూర్, నవంబరు 23 (ప్రభాతవార్త):** స్వచ్ఛభారత్‌లో భాగంగా తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ సురేష్‌బాబు అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ మిషన్ శిక్షణా బృందం బుధవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న పలు అంశాలపై చర్చించి స్వచ్ఛభారత్ శిక్షణ అధికారి లక్ష్మికాంత్‌షిండే ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో శిక్షణ సిబ్బందితో కలిసి తిమ్మాపూర్ గ్రామ ముఖ చిత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ముఖ చిత్రంలో గ్రామంలోని ఇండ్లు, పాఠశాలలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి వాటిపై చర్చించారు. తదనంతరం శిక్షణా బృందం సభ్యులు ఏడు బృందాలుగా ఏర్పడి గ్రామంలో దాదాపు రెండు గంటల పాటు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ గ్రామంలో నిర్వహిస్తున్న తడిచెత్త, పొడిచెత్త నిర్వహణ, శౌచాలయాల వినియోగం, పరిసరాల పరిశుభ్రత వంటి విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ గ్రామ ప్రణాళికను తిమ్మాపూర్ గ్రామం నుండే ప్రారంభిస్తున్నామని, తిమ్మాపూర్ గ్రామ ప్రణాళిక రాష్ట్రానికి ఆదర్శంగా నిలువనుందని, గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణ భేష్ అని కితాబిచ్చారు. గ్రామానికి 32 జిల్లాల నుండి అధికారులు వచ్చారని, తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఓడిఎఫ్‌ను అడిగి తెలుసుకోవడం జరిగిందని, గ్రామంలో ఇంకుడు గుంతల నిర్వహణ, ద్రవ, ఘన పదార్థాలు వేరుచేయుట, వ్యర్థ పదార్థాలను వేరుచేయు విధానం, పారిశుధ్య నిర్వహణపై పూర్తి అవగాహన పొంది గ్రామంలో అనుసరిస్తున్న విధానాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాలో అమలుపరిచేందుకు ఈ పారిశుధ్య ప్రణాళిక రూపొందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ తలకొక్కుల లక్ష్మిరమేష్, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, డివిజనల్ పంచాయతీ అధికారిణి వేదవతి, స్వచ్ఛభారత్ ప్రైమో ట్రైనర్ సచ్చిదానంద, సతీష్, స్టేట్ ఐఈసీ కో-ఆర్డినేటర్ శ్యామ్‌కుమార్, యూనిసెఫ్ కో-ఆర్డినేటర్ వెంకటేష్, జిల్లా ఎస్‌బిఎం కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శులు వేణు, తిరుపతి, మల్లేశం, అయిలయ్య, కృష్ణారెడ్డి, ప్రశాంత్, ప్రవీణ్, నాగరాజు, వెంకటేష్, వివిధ జిల్లాల నుండి వచ్చిన అధికారులు, గ్రామ నాయకులు కొంతం సుధాకర్, తెరాస నాయకులు తలకొక్కుల శ్రీశైలం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి మృతి

**బెజ్జంకి, నవంబర్ 23, ప్రభాతవార్త :** మద్యం మత్తులో గుర్తు తెలియని క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన భూపతి గత కొంత కాలంగా ఏ పని చేయకుండా మద్యానికి బానిసై ఇంట్లో తరుచుగా గొడవ పడుతుండేవాడని గ్రామస్తులు తెలిపారు. మద్యం సేవించొద్దని పలు మార్లు చెప్పిన వినకుండా ప్రతి రోజు మద్యం సేవించేవాడని తెలిపారు. మద్యం సేవించి మత్తులో గుర్తు తెలియని క్రిమిసంహారక మందును సేవించగా పక్కింటి వారి సహాయంతో 108లో కరీ ంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య, ఇద్దరు అడ పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృతనిశ్చయంతో పని చేస్తుంది : ఎంపి


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**మిరుదొడ్డి, నవంబర్ 23, ప్రభాతవార్త :** టిఆర్‌ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు గ్రామాల అభివృద్ధికి కృతనిశ్చయంతో పని చేస్తుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఓపెన్ జిమ్‌తో పాటు పెద్దచెప్యాల, మల్లుపల్లి, కాసులాబాద్, లక్ష్మీనగర్, అరేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించ తలపెట్టిన కుల సంఘాల భవనాలతో పాటు వివిధ అభివృద్ధి పనులకు సీడీఎఫ్ నిధులతో ఒక కోటి 28 లక్షల విలువైన పనులకు బుధవారం అయన ఎంపిపి గజ్జల సాయిలు, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య,జడ్పీటీసీ లక్ష్మిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ సిఎం సహకారంతో అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణ పనులు చేస్తామన్నారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్ మిగిలిపోయిన పంట కాలువల పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు వల్లాల సత్యనారాయణ, భాస్కరాచారి, తోట అంజిరెడ్డి, రాములు, సిద్ది భారతి, తుమ్మల బాలరాజు, పిట్ల సత్యనారాయణ, కాలేరు శ్రీనివాస్, కంచం యాదగిరి, సుతారి నరసింహులు, చల్లూరి మల్లేశం, ధర్మారం లక్ష్మి, చారువాక కుమార్, రాధాకృష్ణ ధర్మారం బాబు, నరేష్, రమేష్, నగేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## సర్కారు దివ్యాంగులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుంది

### అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం జిల్లా మహిళా, శిశు దివ్యాంగ, వయోవృద్ధుల శాఖ అధ్వర్యంలో చేపట్టిన జిల్లా స్థాయి దివ్యంగుల అటల పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సులు మాట్లాడుతూ అంగ వైకల్యంతో కుమిలిపోవాల్సిన అవసరం లేదని సర్కారు దివ్యాంగులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. దివ్యాంగులు అత్మసైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమి లేదన్నారు. దివ్యాంగుల సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర భాగంలో ఉందన్నారు. దివ్యాంగులకు 3,016 ఫించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లికార్జున్, నాగరాజురెడ్డి, టిఆర్‌ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్‌తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# ఆక్రమణల పర్వం..అధికారుల నిర్లక్ష్యం

**కనుమరగవుతున్న చెరువులు..వరద కాల్వలు..**
**రెవెన్యూ అధికారుల పనితీరుపై సర్వత్రా విమర్శలు**
**సిఎం స్వంత జిల్లా.. మంత్రి ఇలాకలో తతాంగం**


గుండ్లచెరువులో టిప్పర్లతో మట్టిపోస్తున్న దృశ్యం.


అమ్మకానికి పెట్టిన శ్మశాన వాటిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం స్వంత జిల్లా, మంత్రి నియోజకవర్గంలోని సిద్దిపేట అర్బన్ మండల పరిధిలో రెవెన్యూ అధికారులు నిద్ర మత్తులో మునిగి తెలుతున్నట్లు అరోపణలు ఘాటుగా వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చెరువు వదర కాలువ..స్మశాన వాటిక..చెరువులు కబ్జాకు గురువుతున్న రెవెన్యూ అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కబ్జాకు గురి కాకుండా చూడాల్సిన రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం మూలంగా కనుమరగవుతున్నాయి. ఈ తతంగా మంతా రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ప్రజలు అరోపిస్తున్నారు.

**కనుమరుగవుతున్న ఎర్రచెరువు వరద కాలువ**

సిద్దిపేట పట్టణ శివారులోని ఎర్రచెరువు నుంచి చింతల చెరువులోకి వరద నీరు గత దశాబ్దాల కాలంగా వెళ్తుంది. ఈ క్రమంలో ఎర్రచెరువు వరద కాలువను కొందరూ దర్జాగా కబ్జాలు చేస్తుండడంతో వరదనీటి కాలువ నామ రూపలు లేకుండ పోతుంది. నీటి ప్రవహం కాలువ అక్రమణలకు గురికావడంతో వరద నీరు చుట్టు పక్కల కాలనీలు, పంట పొలాలోకి వెళ్లడంతో అయా ప్రదేశాలల్లో నీరు నిలిచిపోయి దోమలకు నిలయాలుగా మారి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

**స్మశాన వాటికను సైతం**

పొన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ స్మశాన వాటికను ఇటీవల కొందరూ నాయకులు అమ్మకానికి పెట్టడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. 20 గంటల స్థలంలో గ్రామస్తులు అంత్య క్రియల కార్యక్రమాలు నిర్వహిస్తువస్తున్నారు. ఇది ఇలా ఉంటే స్మశాన వాటిక పక్కనే రియల్ వ్యాపారి వెంచర్ చేయడంతో అ వ్యాపారి కన్ను స్మశాన వాటిక స్థలం పడింది. వెంచర్‌కు అడ్డుగా ఉన్న స్మశాన వాటికను అక్కడి నుంచి తీసి వేయించాలన్న నిర్ణయానికి వచ్చిన రియల్ వ్యాపారి అనుకున్నదే తడువుగా గ్రామంలోని కొంత మంది నాయకులను సంప్రదించి స్మశాన వాటిక కొనుగోలుకు బేరం పెట్టడంతో అదే గ్రామానికి చెందిన మరి కొంత మంది అడ్డుకున్నారు. స్మశాన వాటికను అమ్మగా వచ్చిన డబ్బులను గ్రామాభివృద్ధి కోసం వినియోగించుకుందా మని ప్రతిపాదించడం విశేషం. దీనికి తోడు మరో చోట స్మశాన వాటికకు స్థలం కొనుగోలు చేసి ఇవ్వడంతో పాటు వసతుల కల్పనకు సైతం డబ్బులు చెల్లించడానికి అంగీకరించినట్లు సమాచారం. ఈ విషయం బయటకు రావడంతో స్మశాన వాటిక అమ్మకం నిలిచిపోయింది. అయినప్పటికి స్మశాన వాటికను రియల్ వ్యాపారికి అమ్మడానికి కొంత మంది పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. స్మశాన వాటికను బేరం పెడుతారా..లేక గ్రామస్తులకే ఉంచుతార కోస మేరుపు.

**ఎఫ్‌టిఎల్‌లో ఆక్రమణలు**

అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గుండ్లచెరవులో ఫుల్ ట్యాంక్ లేవల్(ఎఫ్‌టిఎల్)లో కొంత మంది తమ పట్టా భూమి పేరిట మట్టినింపుతున్నారు. ఎఫ్‌టిఎల్ పరిధిలో పట్టా భూమి ఉన్నప్పటికీ ఎలాంటి పనులు చేపట్టొదన్న నిబంధనలు ఉన్నప్పటికీ మట్టిపోస్తూ చదును చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయమై గ్రామస్తులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తాత్కాలికంగా మట్టిపోసే పనులు నిలిపివేసినట్లు తెలుస్తుంది.అక్రమణలపై కొరాధ ఝూళిపించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.

# రా-వాటర్ పంప్ హౌస్‌ను పరిశీలించిన కలెక్టర్


వాటర్ పంప్ హౌస్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

**కొండపాక, నవంబర్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిప్పారం గ్రామ పరిధిలోని మల్లన్నసాగర్ నుంచి మిషన్ భగీరథకు అందించాల్సిన రా-వాటర్ పంప్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బుధవారం పరిశీలించారు. మిషన్ భగీరథకు అధికారులు మల్లన్న సాగర్ నుంచి వాటర్ పంప్ అయ్యే విధంగా మ్యాప్‌ను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పంప్ హౌస్ లోపల కలియ తిరిగారు. మోటార్లు పని చేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 5.6 కిలో మీటర్ల దూరంలో మంగోలు శివారులో నిర్మిస్తున్న ఫిల్టర్ వాటర్ బెడ్‌ను పరిశీలించారు. వాటర్ ఫిల్టర్ అయ్యే విధానాన్ని మ్యాప్ పాయింట్‌గా అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రా-వాటర్ పంప్ హౌస్ నుంచి ముందుగా పైల్ లైన్ ద్వారా నీరు ఫిల్టర్ అయ్యే దశల వారిగా డిస్ట్రిబ్యూషన్ చానల్,ఎరియేటర్, క్లారిప్లాక్ రెటర్, ఫిల్టర్ బెడ్‌లో వాటర్ శుద్ధి అయిన తర్వాత క్లియర్ వాటర్ రిజర్వాయర్‌లోకి నీరు వెళ్తాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నిర్మాణ పనులను కలెక్టర్ పూర్తి స్థాయిలో పరిశీలించారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అదేశించారు. అటవీ భూమికి సంబంధించిన అనుమతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అయన వెంట అధికారులు శ్రీనివాస్, విజయ్‌ప్రకాష్, శ్రీనివాసచారి, రాజయ్య, నాగార్జునరావు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

**మన ఊరు మన బడి పనుల పరిశీలన**

మండల పరిధిలోని కుకునూర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్తి కావచ్చిన మన ఊరు మన బడి పథకం పనులను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించారు. రూ.3.02 లక్షలతో చేపట్టిన పనులను పూర్తి అయిన తర్వాత వేసిన కలరింగ్‌లను పరిశీలించారు. కలరింగ్‌లో కొంచెం నాణ్యతతో ఉండాలని చూడడానికి కార్పోరేట్ పాఠశాల మాదిరిగా కనిపించాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరి చేసుకోవాలన్నారు. పనులు పూర్తి అయ్యాక అన్ని స క్రమంగా ఉంటేనే నిర్మాణ ఎజెన్సీలకు పూర్తి అయినట్లు సర్టిఫికెట్ అందించాలన్నారు. పాఠశాల అవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలోని వంట గది, వంట సరుకులు, గర్భిణీ స్త్రీలకు అందించాల్సిన ప్రోడక్ట్‌లను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ పనితీరును అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ రహదారికి పక్కనే పాఠశాల ఉండడంతో అధికారులు వస్తుపోతుంటారని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన కుకునూర్‌పల్లి తహశీల్దార్ కార్యాలయ పనుల ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్‌వెంట డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ శ్రీనివా స్‌రెడ్డి, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు తదిరులు పాల్గొన్నారు.


ట్రై సైకిల్ రేస్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న అదనపు ఎస్పీ బాలస్వామి

## క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం : అదనపు ఎస్పీ

**మెదక్ అర్బన్, నవంబర్23 ప్రభాతవార్త:** క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత, సంతోషం కలుగుతుందని, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామి అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల ఎంతో ధృడంగా, ఆర్యోంగా, ఉల్లాసంతో ఉంటారని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ దిన చర్యలో భాగంగా కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. సకలాంగులకంటే వికలాంగులు ఎంతో మనోధైర్యంతో, ఆత్మ విశ్వాసంతో ఉంటారని, అనుకున్నది సాధించాలనే పట్టుదల కలిగి ఉంటారని అన్నారు. వివిధ ఆటల పోటీల్లో పాల్గొని తమ శక్తిని చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రై సైకిల్ రేస్‌కు జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. జిల్లా సంక్షేమాధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ 10-17 సంవత్సరాల బాల బాలికలకు, 17-54 సంవత్సరాలలోపు అందులు, శారీరక వికలాంగులు, బదిరులు, మానసిక వైకల్యం గల దివ్యాంగులకు వేరు వేరుగా పరుగు పందెం, షాట్‌పుట్, ట్రై సైకిల్ రేస్, జావెలిన్ త్రో, చెస్, క్యారం వంటి ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో 39 మంది దివ్యాంగులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారని అన్నారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో వచ్చిన విజేతలను ఈ నెల 29న రాష్ట్రస్థాయిలో జరుగు దివ్యాంగుల ఆటల పోటీలకు పంపనున్నామని అన్నారు. విజేతలకు డిసెంబర్3న అంతర్యాతీయ వికలాంగుల దినోత్సవం నాడు బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి నగరాజ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిర, సీడీపీవో స్వరూప రాణి, హేమ భార్గవి, పీఈటీ శ్రీనివాస్‌రావు, మాధవరెడ్డి, శ్రీధర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ సమ్మరీ రివిజన్ వేగవంతంగా జరగాలి

**- తప్పులు లేని ఓటరు జాబితాను చేయాలి**
**- స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్**


వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్, పాల్గొన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి తదితరులు

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** జిల్లాలలో ఓటరు నమోదు మార్పులు చేర్పులకు నిర్వహిస్తున్న స్పెషల్ సమ్మరి రివిజన్ మరింత వేగవంతంగా జరగాలని స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాకు వచ్చిన ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్ కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఏఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలు, బూత్ లెవల్ సూపర్వైజర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2022 స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, స్పెషల్ క్యాంపెయిన్ డేస్, తదితరాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భవాని శంకర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం స్పెషల్ సమ్మరి రివిజన్ నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఓటరు జాబితాను సవరణ చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కావాలన్నారు. జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ తప్పనిసరిగా తమ పేరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. 17 సంవత్సరాలు నిండిన వారు కూడా అడ్వాన్స్‌గా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కొత్త ఓటరు నమోదుకై ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా తప్పులు లేకుండా ఉండాలన్నారు. బిఎల్‌ఓలు, ఆయా అధికారులు సమన్వయంతో పనిచేసి తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. ఓనరబుల్ గ్రూప్స్‌ను గుర్తించి (దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్) వారందరూ ఓటరు జాబితాలో నమోదయ్యేలా చొరవ చూపాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించుటకు కళాశాలలో స్పెషల్ క్యాంపైన్ నిర్వహించాలని తెలిపారు. ఓటర్ నమోదు, ఓటర్ జాబితా సరి చూసుకోవడానికి ఈ నెల 26, 27, డిసెంబర్ 3, 4 తేదీలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ఓటు హక్కు నమోదుపై విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలో విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు క్లెయిమ్స్‌కు సంబంధించి దరఖాస్తులను డిసెంబర్ 8 వరకు స్వీకరించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలలో గల ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు, నూతన ఓటర్ల నమోదు వివరాలు, ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం పురోగతి, తదితర అంశాలను స్వీప్ కన్సల్టెంట్‌కు వివరించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలలో భాగంగా అన్ని కాలేజిలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించి వారిచే ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్లో డిపిఓ సురేష్ మోహన్, డిపిఆర్ ఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారు లు, ఎఈఆర్‌ఓలు, బూత్ లెవెల్ అధికారులు, బిఎల్‌ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ ను స్వీప్ కన్సల్టెంట్ భవాని శంకర్ కలిశారు. ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఇతర అధికారులతో ఆయన మాట్లాడుతూ అంతకుముందు తారా డిగ్రీ కళాశాలను సందర్శించిన స్వీప్ కన్సల్టెంట్ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులందరూ ఓటరు నమోదు యాప్లో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, ఓటు శక్తివంతమైన ఆయుధమని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నాణ్యమైన, స్వచ్ఛమైన కూరగాయలు, పండ్లు విక్రయించాలి

### మధ్యప్రదేశ్ ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు

**గజ్వేల్, నవంబరు 23 (ప్రభాతవార్త):** నాణ్యమైన, స్వచ్ఛమైన కూరగాయలు, పండ్లు విక్రయించాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ విజయ్‌కుమార్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోన్ నుండి ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పరిశీలించి విక్రయదారులు తీసుకుంటున్న శుభ్రత, స్వచ్ఛతకు సంబంధించి పరిశీలించి ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటామని సుముఖత వ్యక్తం చేశారు. గజ్వేల్ మార్కెట్‌లోని విక్రయదారులు అందరూ స్వచ్ఛత ప్రమాణాలు పాటించి నాణ్యమైన కూరగాయలు, పండ్లు, మాంసం విక్రయాలు జరపాలని, అందరికి త్వరలోనే ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు సర్టిఫికెట్లు అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. దేశంలో కొన్ని మార్కెట్‌లకు మాత్రమే గుర్తింపు ఉందని, తెలుగు రాష్ట్రాల్లోని ఏ మార్కెట్‌కు ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు లేదని, గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావుల ముందుచూపు తో దేశంలోనే అత్యంత నాణ్యతా ప్రమాణాలు కలిగిన ఇంట్రిగేటెడ్ మార్కెట్‌ను నిర్మించారని, దీనిని పరిశుభ్రంగా ఉంచుతూ నాణ్యమైన కూరగాయలు, పండ్లు, మాంసం వినియోగదారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ అధికారి కృష్ణకుమార్, అంకిట్‌దుబే, ఏఎంసి సూపర్‌వైజర్ మహిపాల్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.


కూరగాయల వ్యాపారితో మాట్లాడుతున్న ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణ

**నిద్రావస్థలో యంత్రాంగం**

**సంగారెడ్డి మున్సిపాలిటి, నవంబరు 23,ప్రభాతవార్త:** అధికారుల పర్యవేక్షణ కరువవ్వడంతో సంగారెడ్డి మండలంలో వాల్టా చట్టం నవ్వులపాలవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.. పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సి ఉండగా, అధికారులు అవేవి పట్టించుకోకపోవడంతో, వాల్టాచట్టం అక్రమ ఇసుక వ్యాపారులకు చుట్టంగా మారిందని స్థానికులు పలువురు వివర్శిస్తున్నారు.. సంగా రెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామ పరిధిలోని నక్కవాగు పరిసర ప్రాంతాల నుండి ఇసుక అక్రమ రవాణ యదేచ్ఛగా సాగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామం సమీపంలోని నక్క వాగు పరిసరప్రాంతం నుండి కృత్రిమ ఇసుకను తయా రుచేసి, ఇతర ప్రాంతలకు తరలిస్తున్న విషయం బహిరంగా విషయం అయినా, అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. వాగు సమీపంలో ఫిల్టర్లను ఏర్పాటు చేసి, కృత్రిమంగా ఇసుకను తయారు చేసి, లారీలలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. పలుమార్లు సంబందిత అధికారుల దృష్టికి ఇసుక రవాణ గురించి తీసుకెళ్ళినా, ప్రయోజనంలేదని వారు ఆరోపించారు. ఇక్కడ కృత్రిమ ఇసుక తయారీ బహిరంగా రహస్యం అయినా, అధికారులు చర్యలు తీసుకోవడంలేదని వారు విమర్శిస్తున్నారు. పగలు ఇసుకను తయారు చేసి, రాత్రి సమయంలో లారీలలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు స్పందించకపోవడంలో అంతర్యం ఏమిటిని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈవిషయమై సంగారెడ్డి తహిసిల్దార్ విజయ్‌కమార్‌ను వివరణ కోరగా నక్కవాగు ప్రాంతం నుండి ఇసుక అక్రమ తరలింపు విషయం తన దృష్టికి రాలేదని, నిబంధనలు అతిక్రమించి ఇసుక అక్రమ రవాణ చేస్తే, ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వాల్టాచట్టంను సక్రమంగా అమలు చేస్తామని అన్నారు.



కళాశాలలో బోర్ మోటార్‌ను ఏర్పాటు చేస్తున్న ప్రిన్సిపాల్ రవీందర్

## పాఠశాలలో తాగునీటి సౌకర్యం కల్పించిన ప్రిన్సిపాల్

**నర్సాపూర్, నవంబర్ 23 ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రవీందర్ తాగునీటి సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకు తాగునీటికి విద్యార్థులు అనేక ఇబ్బందులుపడ్డారు. ఈ సమస్యను గమనించిన ప్రిన్సిపాల్ రవీందర్ సొంత ఖర్చులతో కళాశాలలో తాగునీటి సౌకర్యం కల్పించారు. దీనికోసం రూ. 25 వేలతో నూతన సబ్ మెర్సిబుల్ పంప్, మోటార్, పైప్‌లైన్ వంటివి ఏర్పాటు చేసి విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు పాఠశాల విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించినందుకు ఆయనను అభినందించారు.

## శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయంలో రుద్రాభిషేకం, పూజలు

**నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీభ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం కార్తీకమాసం చివరి రోజు అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్మాణ దాత, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిజెపి నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతులు రుద్రాబిషేకం, పూజలు చేయడంతో పాటు కార్తీక దీపాలను వెలిగించారు. పూజారి గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ వేద మంత్రాల మధ్య పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

**నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నత్నాయపల్లిగ్రామంలో నూతనంగా శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం చేపట్టారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటరీ ఇన్‌చార్జీ గాలి అనిల్‌కుమార్ ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయిల విరాళం ప్రకటించి చెక్కును సర్పంచ్ సాయమ్మ సత్యనారాయణ సమక్షంలో గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ సీతారామాంజ నేయస్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ. లక్ష విరాళాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయమ్మ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశం, గ్రామ సభ్యులు మహేశ్వర్, కె.యాదగిరి. నర్సింగరావు, ఉదయ్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### మండల పరిషత్ కార్యాలయంలో వాల్ గార్డెన్ ఏర్పాటు

**నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం వాల్ గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈవాల్ గార్డెన్ ఏర్పాటుకు స్థానిక ఎంపిడిఓ మార్టిన్ లూథర్ తన సొంత ఖర్చుతో వాల్ గార్డెన్‌ను ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ మేరకు మండల పరిషత్ వాల్‌కు(గోడ)కు మొక్కలను పెట్టడానికి కుండీలను ఏర్పాటు చేస్తున్నారు.ఈ కుండీల్లో పూల మొక్కలుగాని. ఇతర మొక్కలు గాని పెడతారని తెలిపారు. దీంతో ఈ వాల్ ఎంతో అందంగా కనిపిస్తుంది. పర్యావరణ రక్షణ కోసం నూతనంగా తన స్వంత డబ్బులతో ఈ వాల్ గార్డెన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ మార్టిన్ లూథర్ తెలిపారు, ఈ వాల్ తో పాటు క్రింద కూడ గార్డెన్ ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ మార్టిన్ లూథర్ తో పాటు ఉపాధీ హామీ ఇంజనీర్ ముజీబ్, టెక్నికల్ అసిస్టెంట్ మురళీ, పంచాయితీ కార్యదర్శులు శేఖర్, తారాసింగ్, మల్లేషం, ఇషాక్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి రూ.3.9 కోట్లు మంజూరు

**-ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**మెదక్, నవంబర్ 23 ప్రభాతవార్త:** మెదక్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 3 కోట్ల 9 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నిధులు గ్రామాలలో సీసీ రోడ్లు వేయడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మెదక్ ఇంచార్జి మంత్రి హరీష్‌రావు, పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లో చేరిన పలువురు



ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన పలువురు

**నిజాంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, చల్మెడ గ్రామంలో సీసీ రోడ్లకు రూ.20 లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు మంజూరు చేసినందుకు నిజాంపేటకు చెందిన ఎస్సీ నాయకులు, కులస్థులు, చల్మెడ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నివాసంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో నిజంపేట ఎంపిటీసీ లహరి కిష్టారెడ్డి, ఉప సర్పంచ్ కొమ్మాట బాబు, చల్మెడ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎంపిటీసీ బాల్‌రెడ్డి, సిద్దిరామిరెడ్డి, ఆముదరాజు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొమ్మాట చంద్రం, సుధాకర్, బిల్ల సిద్దరాములు, చంద్రం, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మత్స్యకారుల జిల్లా అదనపు డైరెక్టర్ రజిని**



చెరువులో చేపపిల్లలను వదులుతున్న రజిని

**పాపన్నపేట, నవంబరు 23,ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని జిల్లా అదనపు డైరెక్టర్ రజిని పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని యూసూఫ్‌పేట గ్రామంలోని ఊర చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ అట్టడుగున ఉన్న మత్స్యకారులను ఆదుకునేందుకు ఉచితంగా చేపపిల్లలను అందించడమే కాకుండా మత్స్యకార సంఘంలోని సభ్యులకు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను రాయితీపై అందిస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసు, ఎంపిటిసి సభ్యులు కమల విజయ్, ఏడుపాయల పాలక మండలి డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, మత్స్యకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ముద్ద చర్మ వ్యాధి నివారణకు టీకాలు

**పాపన్నపేట, నవంబరు 23, ప్రభాతవార్త:** మూగజీవాలకు సోకుతున్న ముద్ద చర్మ వ్యాధి నివారణకు పశువైద్యులు పశువులకు టీకాలు వేస్తున్నారు. బుధవారం మండలంలోని ఆరికేల గ్రామ పంచాయితీ పరిధిలోని రాజ్య తండా, జైరాం తండా, రుగ్య తండాల్లో పశువులకు టీకాలు, గొర్రెలు, మేకలకు మశూచి టీకాలు వేశారు. ఆయా గ్రామాల్లో 110 తెలలన పశువులకు, 42 నల్ల పశువులకు, ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు, 326 మేక, గొర్రెలకు మశూచి టీకాలు ఇచ్చినట్లు పశువైద్య సహాయకులుశ్రీరాం నవీన్ తెలిపారు. కార్యక్రమంలో గోపాల మిత్ర సాయిలు, అటెండర్లు సమీర్, మోయిస్, సాయాద్, రైతులు పాల్గొన్నారు.

# యుద్ధభూమిని తలపించిన పోడు భూముల గ్రామసభ



పోడు భూముల గ్రామసభలో వాగ్వాదం జరుగుతున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్ 23 ప్రభాతవార్త:** పోడు భూములను సాగు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఫారెస్ట్ అధికారులు హుకుం జారీచేశారు. ఇప్పుడేమో బీడు భూములు ఉంటే సాగులో లేవని పై అధికారులకు నివేదికలు ఇచ్చి హక్కు పత్రాలు రాకుండా అడ్డుకుంటున్నారని ఫారెస్ట్ అధికారుల తీరుపై కొల్చారం గ్రామ రైతులు రాజిగారి కృష్ణ, దొంకెన శేఖులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కొల్చారం గ్రామ పంచాయతీలో జరిగిన పోడు భూముల గ్రామసభ యుద్ధ భూమిని తలపించింది. రెండు రోజుల క్రితం గ్రామసభను నిర్వహించగా రైతులు సభను బహిష్కరించారు. జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు రెండవ దఫా గ్రామసభను బుధవారం నిర్వహించారు.98 మంది రైతులు దరఖాస్తు చేసుకుంటే, 32 మంది అర్హులుగా ప్రకటించారు. మొత్తం సాగులో ఉన్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. అలాగే గతంలో ఫారెస్ట్ అధికారులు ఆధీనంలోకి తీసుకున్న అంసానిపల్లి లింకు రోడ్డు, ప్లాంటేషన్ నుండి ఘనపూర్‌కు వెళ్లే రహదారులను పునరుద్ధరణ చేయాలని గ్రామస్థులు డిమాండ్‌చేశారు. అలాగే మరికొంత మంది రైతులు మాట్లాడుతూ భూములు ఉన్నవారికే హక్కు పత్రాలు మంజూరయ్యాయని, భూములు లేని వారికి సైతం భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు రాజిగారి కృష్ణ, దొంకెన శేఖులు, దోమకొండ దేవదాసు, దేవన్నగారి శేఖర్, నాగురి మనోహర్, చిన్నరాములు, రామకృష్ణాగౌడ్ తదితరులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు హక్కు పత్రాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి నింగోళ్ల చెన్నయ్య, కారోబార్ వడ్ల ప్రభాకర్, గ్రామ కార్యదర్శి అంజయ్య, దొంకెన దుర్గయ్య పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

**మెదక్, నవంబర్ 23, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం దర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి చదువుతున్న లక్ష్మీప్రసాద్ జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మహెందర్ రెడ్డి తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న చిత్రలేఖనం పోటీలలో లక్ష్మీ ప్రసాద్ చాచా నెహ్రు చిత్రపటాన్ని గీసి తన ప్రతిభను కనబర్చి, జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థి లక్ష్మీ ప్రసాద్ చిత్ర లేఖనం ఇంచార్జి జ్యోతి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ యాదగిరి**

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 23, ప్రభాతవార్త :**



దుకాణాలలో ప్లాస్టిక్ కవర్ల తనిఖీలు చేస్తున్న యాదగిరి

పట్టణంలోని వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రామాయంపేట మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి హెచ్చరించారు. బుదవారం నాడు ఆయన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ అజయ్‌కుమార్‌తో కలిసి పట్టణంలోని కిరాణ షాపులలో ఆకస్మిక తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు గల కిరాణా షాపులలో రైడింగ్ చేసి షాపులలో అమ్ముతున్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ వల్ల పర్యావరణం కాలుష్యం ఏర్పడడంవల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం ఆపాలన్నారు. కాగా ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న నాలుగు కిరాణ షాపుల యజమానులకు రూ.3500 లు జరిమానా విధించారు. ఇలాగే రెండోసారి కూడా ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తూ దొరికినట్లైతే పదివేల రూపాయల జరిమానాతో పాటు పోలీస్‌కేసు నమోదు చేదయం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ పోచమ్మల శంకర్, వార్డ్ ఆఫీసర్లు శివరాజు, ఎల్లయ్య, కరుణాకర్, వెంకటస్వామి, బల్ల శ్రీనివాస్, మనోజ్, ప్రవీణ్, రమేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ దశలోనే లోపాలు గుర్తించేందుకే స్కానింగ్

**మెదకన మున్సిపాలిటీ, నవంబర్ 23 ప్రభాతవార్త:** ఏటా కొంత మంది చిన్నారులు ఏదో ఒక లోపంతో పుదుతున్నారని, ఈ సమస్యను అధిగమించి తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు స్కానింగ్ దోహదపడుతుందని ప్రముఖ వైద్యురాలు డా. చన్నయి రాధ పేర్కొన్నారు. మెదక్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా. శివదయాల్, సెక్రటరీ డా. విజయ్ కుమార్, కోశాధికారి డా. పెంటాగౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డా. సురేందర్ అధ్యక్షతన పట్టణ వైద్యులకు గర్భాశయం సమయంలో పిండం ఆకారం, అంగ వైకల్యం, జన్యు పరమైన సమస్యలను స్కానింగ్ ద్వారా గుర్తించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ ద్వారా 18 నుంచి 22 వారాల పిండాన్ని స్కాన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమయంలో శిశువు అవయవ క్రమం ఏర్పడే దశలోనే లోపాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. గర్భస్థ దశలోనే లోపాలను గుర్తిస్తే తగు వైద్యం అందించేందుకు వీలుంటుందని ఆమె వివరించారు.

**ఆపరేషన్ లేకుండా మోకాళ్ల నొప్పులకు చికిత్స.. డా. కార్తీక్**

మారుతున్న జీవన శైలితో పాటు అధిక బరువు, వ్యాయామం కొరవడటం తదితర కారణాల వలన 4 ఏళ్లకే మోకాళ్ల నొప్పులకు గురయ్యే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఇక యువకుల విషయానికి వస్తే క్రీడాకారులు ఆటలు ఆడేటప్పుడు తరచుగా మోకాళ్ల నొప్పుల బారిన పడుతుంటారు. ఇంత మందిని, ఇన్ని రకాలుగా ఇబ్బంది పెట్టే ఈ మోకాళ్ల నొప్పులను ఆపరేషన్‌తో పని లేకుండా చికిత్స చేసే విధానంపై ఎముకల వైద్య నిపుణులు డా. కార్తీక్ పట్టణ వైద్యులకు అవగాహన కల్పించారు. మోకాళ్ల నొప్పులకు కణజాలంతో శాశ్వతంగా నివారించవచ్చన్నారు. శారీరక ధారుడ్యం, వాటి ఉపయోగాలపై డా. నందకిషోర్ డాక్టర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ డాక్టర్స్ చంద్రశేఖర్, సురేష్, నవీన్ కుమార్, భానుచందర్, చంద్రమోళి, కిరణ్‌కుమార్‌రెడ్డి, సూఫీ, సునంద, వీణ, శ్రావణి, జయ, స్వర్ణలత పాల్గొన్నారు.



వైద్యురాలు రాధను సన్మానిస్తున్న దృశ్యం



విత్తనాల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి సతీష్

## నాణ్యమైన ఎరువులు, విత్తనాలనే విక్రయించాలి : ఏవో

**నిజాంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు మాత్రమే విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ అన్నారు. ఈ మేరకు బుధవారం రోజున మండల కేంద్రంలో ఆయన ఎరువులు, విత్తనాల దుకానాలను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో రైతులకు కావాల్సిన అన్ని రకాల పంటల నాణ్యమైన విత్తనాల్ని సిద్దంగా ఉంచాలన్నారు. అనంతరం విత్తన రికర్డులను పరిశీలించారు. ప్రతి విత్తన్న డీలరు స్టాక్ రిజిస్టర్లను, ధరల పట్టికలను నిర్వహించాలని, రైతులు లైసెన్స్‌డ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసి రసీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ప్రత్యేక పూజలు

**కొల్చారం, నవంబర్ 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి ఆలయంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి బుధవారం రుద్రాభిషేకం, పూజలు నిర్వహించారు. మహేష్ పంతులు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్‌కు చెందిన మోహన్‌రెడ్డి, అనూష దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు.

## పోటీపడి పోలీస్ ఉద్యోగాలు సాధించాలి...

**ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 23, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి పోలీస్ ఉద్యోగాలు సాధించాలని ఇఫ్కో డైరెక్టరనదేవేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం రామాయంపేట ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థుల శారీరక శిక్షణ తరగతులకు ఆయన హాజరై అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులందరూ కష్టపడి ఉద్యోగాలు సాధించాలన్నారు. అభ్యర్థులకు అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు తాను అందిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి, స్థానిక సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ రాజేష్, సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్‌లు గజవాడ నాగరాజు, చిలుక గంగాధర్, నాయకులు ఎస్‌కె. అహ్మద్, నాగేశ్వర్‌రెడ్డి, పిఈటీలు యాదగిరి, రంగ శ్రీనివాస్ తో పాటు శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను మారుస్తాం...

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 23, ప్రభాతవార్త :** ప్రవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారేవిధంగా కృషి చేస్తామని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలోని హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలను సర్పంచ్ మైలారం శ్యాములు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను దత్తత తీసుకొని ప్రైవేటు స్కూళుకు ధీటుగా మారుస్తామన్నారు. అంతే కాకుండా స్వయంగా నిధులు ఇస్తూ దాతల సహకారంతో వచ్చే జనవరి 26వ తేదీ వరకు పాఠశాలను అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవంతి రాజేందర్, రామాయంపేట, నిజాంపేట మండలాల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నిజాంపేట ఎంపిపి దేశెట్టి సిద్దరాములు, పార్టీ సీనియర్ నాయకులు, ఎస్ఎంసీ చైర్మెన్‌లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు సిసి రోడ్ల నిధులు మంజూరు పట్ల హర్షం

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 23, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు సీసీ రోడ్లకు నిధులు మంజూరి చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు, ఆర్. వెంకటాపూర్ సర్పంచ్ బండారి మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కోనాపూర్, దంతేపల్లి గ్రామాలకు రూ.60 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందుకుగాను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ప్రజల తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డిసెంబర్ 1 నుంచి ప్లాస్టిక్ వాడకం నిషేధం

**మున్సిపల్ కమిషనర్ చాముండేశ్వరి**



ప్లాస్టిక్ వాడవద్దని దుకాణదారులకు నోటీసులిస్తున్న చాముండేశ్వరి తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** పట్టణంలో డిసెంబర్ 1 నుంచి పూర్తిగా ప్లాస్టిక్ నిషేధాన్ని విధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ చాముండేశ్వరి అన్నారు.బుధవారం నర్సాపూర్‌లోని పలు వ్యాపార సంస్థలోని దుకాణాలను పొల్యూషన్ కంట్రోల్ మండలి ఏఇ అజయ్‌తో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్‌లు వాడుతున్నట్లు గుర్తించి యజమానులకు రూ. 5 వేల చొప్పున జరిమానా విధించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 1 నుండి నర్సాపూర్ పట్టణంలో ప్లాస్టిక్‌వాడకాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు. ఎవరైన ప్లాస్టిక్ కవర్లను వాడినట్లైతే జరిమానాలు విధిస్తామని ఆమె హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆమె సూచించారు. కాగా 125 మైక్రోన్స్‌గల ప్లాస్టిక్‌ను వాడాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ సిహెచ్. మధు, శానిటరి ఇన్‌స్పెక్టర్ సల్లమురళీ పాల్గొన్నారు.

**పారిశుధ్య కార్మికులకు నూనె, సబ్బుల పంపిణీ**

**నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి సబ్బులు నూనె వంటి వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సాపూర్‌పట్టణంలో పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు కృషిచేస్తున్నారని అన్నారు. వారి రక్షణ కోసం ఈ వస్తువులను పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న కాలనీవాసులు

## కాలనీ సమస్యలను పరిష్కరించాలి

**అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**మనోహరాబాద్, నవంబర్ 23 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ కాళ్లకల్‌లోని వివేకానంద కాలనీలో నెలకొన్న వాటర్, డ్రైనేజీ, రోడ్డు సమస్యల పట్ల కాలనీ మహిళలు అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి బుధవారం కాలనీని సందర్శించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో యాదగిరిరెడ్డికి ఆదేశాలు జారీచేశారు. వాటర్, డ్రైనేజీ, రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు. దీంతో కాలనీ వాసులు ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి, కాళ్లకల్ సర్పంచి నత్తి మల్లేష్, ఎంపీటీసీ నత్తి లావణ్య, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్, కాళ్లకల్ ఉప సర్పంచి తుమ్మల రాజు, మాజీ ఉప సర్పంచి కాళిదాసు, నాయకులు సత్యనారాయణ, దుర్గేష్, చంద్రయ్య, స్వామి, శ్రీపాల్, భిక్షపతి, వెంకటేష్, యాదగిరి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ...**

**మనోహరాబాద్, నవంబర్23 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన నర్సయ్యకు మంజూరైన సీఎం సహాయ నిధి 58 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కాళ్లకల్‌లో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్, కొండాపూర్ సర్పంచి మమత రవి, వార్డు సభ్యులు బంటు శ్రీశైలం, పురం సత్యనారాయణ, నాయకులు యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో 2వ తేది నుంచి జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

**టేక్మాల్, నవంబరు 23, ప్రభాతవార్త:** ఇస్రో శాస్త్రవేత్త బోయిని కిష్టయ్య జ్ఞాపకార్థంగా టేక్మాల్‌లో నవంబరు 2వ తేది నుండి జిల్లా స్థాయి క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బోయిని కిష్టయ్య మిత్రబృంధం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలిబాల్, క్విజ్‌తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి, రూ. 10,000 ద్వితీయ బహుమతి రూ. 6,000 మూడో బహుమతి రూ. 3,000, క్విజ్ ప్రథమ బహుమతి రూ.6,000 ద్వితీయ బహుమతి రూ. 4,000 తృతీయ బహుమతి రూ. 2,000 డ్యాన్స్ ప్రథమ బహుమతి రూ. 10,000, ద్వితీయ బహుమతి 5,000 రూపాయలను అందజేస్తామన్నారు.పోటీల్లోనపదవ తరగతి విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు, గ్రూప్‌డాన్స్, క్రీడాంశాల పూర్తి వివరాలకోసం కింది ఫోన్ నంబర్లకు 9491680520, 8328018879, 9010735121, 8897119062 ఫోన్‌చేసి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు.

## కాంగ్రెస్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**పార్టీ మండల అధ్యక్షుడు రమేష్**

**టేక్మాల్, నవంబరు 23, ప్రభాతవార్త:** ఈనెల 25వ తేదిన టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ పిలుపునిచ్చారు. అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ పంక్షన్ హాల్‌లో 25వ తేదిన నిర్వహించు సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ అదేశాల మేరకు ఈ సమావేశం జరుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ, ఎంపిసీసీలు, సర్పంచ్‌లు కొత్త కమిటీ కార్యవర్గం సభ్యులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త :** నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లో అతిథి అధ్యాపక నియామకం కోరకు దరకాస్తు అహ్వానిస్తున్నామని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ ఒక ప్రకటలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజీ లో 55 శాతం ఉత్తీర్ణత కలిగిన వారు అర్హులని తెలిపారు. ఎస్సీ అభ్యర్థులకు పిజీ లో 50 శాతం మార్కులు ఉండాలన్నారు.పిహెచ్‌డి నెట్ సెట్ ఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు తగిన జిరాక్స్ మరియు ఒరిజనల్ సర్టిపికెట్ పత్రాలతో కళాశాలలో ఈనెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈమేరకు అభ్యర్థులకు డెమో మరియు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగతుదందని ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ తెలిపారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**మెదక్, నవంబర్ 23, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలానికి 20 పెరటి కోళ్ల యూనిట్లు మంజూరైనట్లు మండల పశువైద్యాదికారి గీతామాలిక బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిన్నశంకరంపేటలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెరటి కోళ్ల పెంపకం యూనిట్ ధరను 1825 రుపాయలుగా ప్రకటించగా, రాయితీ పోను 600 రుపాయలను లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్సి 3, ఎస్టీ 2, ఇతరులకు 15 యూనిట్లు అందిస్తామని, ఒక్కో యూనిట్లో 25 కోడి పిల్లలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి లబ్దిదారులు దరఖాస్తు ఫారంను పూర్తి చేసి, ఫోటో,ఆధార్, బ్యాంకు, కులం సర్టిఫికెట్‌ల నకలను జతచేసి మండల పశువైద్య శాలలో అందించాలని సూచించారు. మొదటిగా పూర్తి వివరాలతో అందించిన 25 దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

**మెదక్, నవంబర్ 23, ప్రభాతవార్త:** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన చిన్నశంకరంపేట మండల పరిధిలోని గవ్వలపల్లి చౌరస్తాలో బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... హవేళిఘనపూర్ మండలం రాజ్‌పేట్ గ్రామానికి చెందిన దాసరి స్వామి చిన్నశంకరంపేటలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న కుతురు సంజనను తీసుకుని ద్విచక్రవాహనంపై గ్రామానికి బయలుదేరాడు. గవ్వలపల్లి చౌరస్తా వద్దకు రాగానే మిర్జాపల్లి గ్రామానికి చెందిన సురేష్ సంగయపల్లి నుండి గవ్వపల్లి చౌరస్తా వైపునకు ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి స్వామి ప్రయాణిస్తున్న వాహనాన్ని బలంగా ఢీ కొట్టాడు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలు కాగా సంజన స్వల్ప గాయాలతో బయటపడింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

**నర్సాపూర్ పట్టణంలో డ్రంకెన్ డ్రైవ్..ఐదుగురిపై కేసు నమోదు**

**నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్ఐ గంగరాజు అధ్వర్యంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ నర్సాపూర్ చౌరస్తాలో వాహనాలను తనిఖీలు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. వాహనాలను తనిఖీ చేయగా సరైన ధృవపత్రాలు, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపేవారికి, సీట్ బెల్టు లేకుండా ప్రయాణం చేసేవారికి జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేశామని, వీరిని కోర్టు ముందు హాజరు పరుస్తామని ఎస్ఐ గంగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.



డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్ఐ గంగరాజు తదితరులు


ఎంపిని నిలదీస్తున్న బిజెపి శ్రేణులు

## పెద్దచెప్యాలలో ఎంపికి నిరసన సెగ

### ప్రొటోకాల్ పాటించడం లేదంటూ నిలదీసిన బిజెపి శ్రేణులు

**మిరుదొడ్డి, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్ద చెప్యాలలో మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి స్థానిక సర్పంచ్ మాచపురం లక్ష్మి లేకుండానే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం పట్ల సర్పంచ్‌తో పాటు బిజెపి శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ ఎంపిని నిలదీశారు. ప్రొటోకాల్ పాటించకుండా స్థానిక సర్పంచ్‌ని అవమానించడం తగదని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు మాట్లాడుతూ ప్రొటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే, సర్పంచ్ లేకుండా నియోజకవర్గ అభివృద్ధి నిధులతో ఎంపి ఎలా శంకుస్థాపన చేస్తారని ప్రశ్నించారు. ప్రొటోకాల్ పాటించకుండా ఎంపి అవమానించడం సరికాదన్నారు. ఇటువంటి సంఘటనలు పసురావృతం అయితే బిజెపి చూస్తూ ఉరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాచపురం యాదగిరి, మద్దెల రోశ్యయ, మల్లేశం, అమర్, నక్క నరసింహులు, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి గూటికి...


బిజెపిలో చేరుతున్న గృహనిర్మాణ కార్మికులు

**మిరుదొడ్డి, నవంబర్ 23, ప్రభాతవార్త :** భూంపల్లి మండల కేంద్రంలో 30 మంది గృహనిర్మాణ కార్మికులు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బుధవారం బిజెపి తీర్థంపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు దేవరాజు, అరిగే కృష్ణ, సాయిలు, వెంకట్‌గౌడ్, స్వామిరెడ్డి, నవీన్, ప్రవీణ్, రజం, ఎల్లం, ప్రవీణ్, నరేందర్, నరేష్, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, నవంబర్ 23, ప్రభాతవార్త :** సీఐటీయూ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. వచ్చేనెల 21,22,23 తేదీలలో జిల్లాలో నిర్వహించే 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, బొమ్మిడి సాయికృష్ణ, కుంట సత్తయ్య, బోనగిరి రాజలింగం, భువనగిరి అంతయ్య, నరసయ్య, కనకయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, దుగ్యాని తిరుపతి, హమాలీ, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి


కొనుగోలుకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎఎంసి చైర్మన్ సారయ్య తదితరులు

**నంగునూర్, నవంబర్ 23,ప్రభాతవార్త :** రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎఎంసీ చైర్మన్ రాగుల సారయ్య, అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. బుధవారం పాలమాకుల, గుట్లమల్యాల, నంగునూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎఎంసీ చైర్మన్ రాగుల సారయ్య అయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి ధాన్యాన్ని విక్రయించి రైతులకు ఫోన్‌చేసి అమ్మిన డబ్బులు పడినవా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమన్నా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. ధాన్యాన్ని అమ్మిన 72 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కారణకంటి రేణుక వేణుగోపాలచారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేకులపల్లి వెంకటరెడ్డి, రైతుబంధు గ్రామశాఖ అధ్యక్షులు నరేష్, నాయకులు బుద్ధి తిరుపతి, మల్లేష్, సత్తయ్య, ఐకెపి నిర్వాహకులు రేణుకలక్ష్మీతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### చలాన్లతో ఇబ్బందులుపడుతున్న ప్రజలు : కౌన్సిలర్

**సిద్దిపేట రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలోని ప్రధాన చౌరస్తాలలో హెల్మెట్ లేదని..ఇతరత్రా కారణాలతో ఆటోమేటిక్ చలాన్లు వేయడం వల్ల వాహనాచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారని 17వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి రాధవేణుగోపాల్ అన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ ముందువెనక నుంచి క్లిక్ క్లిక్‌అంటు వాహనాదారుల ఫోటోలు తీసి చలాన్లు వేయడం సరికాదన్నారు. సామాన్యపై ప్రజలపై భారం వేయడం సరికాదన్నారు. నెల రోజుల క్రితం సీపీ శ్వేతకు వినతి పత్రం అందించమన్నారు. ఇప్పటికైనా వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. చలాన్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.

### ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : ఎపిఎం మహిపాల్

**చిన్నకోడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండలపరిధిలోని గోనెపల్లిలో బుధవారం ఎపిఎం మహిపాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కార్డులను తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. మండలంలోని 14 ఐకెపి కేంద్రాల ద్వారా 105180 బస్తాల ధాన్యం 841 మంది రైతుల 125 లారీలు ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు అరబెట్టిన తర్వాతే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సీసీ రాజ్‌కుమార్, వివోఎ రేణుక, అంజలి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు


కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

# న్యాయవాదుల రిలే దీక్షలకు సిపిఐ సంపూర్ణ మద్దతు


న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలుపుతున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** కోర్టులో సమస్యలు అంటేనే తలకుమించిన భారమని కోర్టులో తగవు ఉందంటే చచ్చిచెడిపోతారనే అపవాదుకు చరమగీతం పాడేలా కక్షిదారులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అల్లాడిపోకుండా ఉండేందుకు సత్వరమే మున్సిఫ్‌కోర్టులో సబ్‌కోర్టును ప్రారంభించేలా సంపూర్ణ మద్దతును హుస్నాబాద్ న్యాయవాదులకు అందచేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ కారయవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి హుస్నాబాద్ న్యాయవాదుల పోరాటానికి భరోసాను ఇచ్చారు. రెండు రోజుల కిందట హుస్నాబాద్‌లోని మున్సిఫ్‌కోర్టు న్యాయవాదులు సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం హుస్నాబాద్ న్యాయవాదులకు సంఘీభావం తెలుపుతూ వారి సబ్‌కోర్టు పోరాటానికి తమ మద్దతు ఉంటుందని దీక్షా శిబిరానికి విచ్చేసారు. తాము తమ పోరాటాల సమయంలో ఎన్నో కేసులను ఎదుర్కున్నామని కోర్టుల్లో పడే తిప్పల గురించి తమకు ఎంతో అనుభవముందని ఇదే తరహాలో సామాన్య కక్షిదారులు ఇక్కట్లకు గురి కాకుండా ఉండేందుకు తాము సైతం న్యాయవాదుల దీక్షకు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళేందుకు జిల్లాలోని రాష్ట్ర ఆర్థికశాఖ,ఆరోగ్యశాఖామంత్రి తన్నీరు హరీష్‌రావు,న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిలను కలిసి ఇక్కడి పరిస్థితిని నివేదిస్తామని న్యాయవాదులకు అండగా ఉంటా అని మాటను ఇచ్చారు. హుస్నాబాద్ పట్టణంలో సబ్‌కోర్టు లేకపోవడం మూలాన ఇక్కడి నుండి దూరప్రాంతాలకు వ్యయప్రయాసాలకోర్చి కక్షిదారులు పరుగులు పెడుతున్న విషయంపై ఆవేదన వ్యక్తం చేశారు.సబ్‌కోర్టును సాధించుకునేవరకు ఇక విశ్రమించేదిలేదని శపథం చేసారు. ఈ దీక్ష శిబిరంలో రిలేదీక్షల్లో పాల్గొన్న న్యాయవాదులు జేరిపోతుల రవిందర్,కొంకటి శ్రీనివాస్, జుంలానాయక్, రఘువీర్, చంద్రశేఖర్, బోయిని సురేష్, సంధ్యలను చాడ వెంకటరెడ్డి అభినందించారు. అలాగే ఈ దీక్షా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,సిపిఐ రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్,తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శి ఎడల వనేష్,ప్రముఖ న్యాయవాది బద్దిపడిగ రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, చిత్తారి రవీందర్, జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాస్, వరయోగుల శ్రీనివాస్, బిజెపి నాయకులు కోమటి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.


ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సందబోయిన ఎల్లయ్య

## పంచాయతీ కార్మికులకు పెంచిన పిఆర్‌సి అమలుచేయాలి

### -సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్, నవంబరు 23 (ప్రభాతవార్త):** గ్రామపంచాయతీ కార్మికులకు పెంచిన పిఆర్‌సి అమలుచేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం కార్మికులకు పెంచిన పిఆర్‌సిని అమలు చేయాలని ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అందరికీ 30 శాతం పిఆర్‌సి పెంచుతున్నట్లు ప్రకటించింది కానీ సంవత్సరం దాటినా గ్రామపంచాయతీ కార్మికులకు పెంచిన పిఆర్‌సి అమలు జరగడలేదని, కార్మికులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకొని పెంచిన పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా ఇవ్వవలసిన సబ్బులు, నూనెలు ఇవ్వడంలేదని, మండలంలోని అనేక గ్రామాల్లో గత రెండు నెలల నుండి వేతనాలు ఇవ్వడంలేదని, కార్మికుల జీవనం కష్టతరంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన పిఆర్‌సి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మహాలక్ష్మి, శ్రీనివాస్, నాంపల్లి లక్ష్మి, రేణుక, బాలమణి, యాదగిరి పాల్గొన్నారు.

## సర్పంచ్ రాజేందర్‌రెడ్డికి పరామర్శ

**కోహెడ, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని విజయనగర్ కాలనీ సర్పంచ్ మెట్టు రాజేందర్‌రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కోహెడ పిఎసిఎస్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, టిఆర్‌ఎస్ శ్రేణులు బుధవారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టిఆర్‌ఎస్ నాయకులు అవుల మహేందర్, సర్పంచ్‌లు అన్నబోయిన కనకయ్య, కొయ్యడ పర్శరాములుగౌడ్, ఒరుగంటి అశోక్‌రెడ్డి,సతీష్, చంద్రయ్య, నాగు మల్లయ్య, తిరుపతి, బాపురెడ్డి, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు, జనార్ధన్‌రెడ్డి, సారయ్య, జగన్మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**జగదేవ్‌పూర్, నవంబరు 23 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని తీగుల్ గ్రామ పాఠశాలలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు మానవ సేవయే మాధవ సేవ అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి గజ్వేల్ నియోజకవర్గ బృందం స్థానిక సర్పంచ్ భానుప్రకాశ్‌రావుతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో విద్యనభ్యసించాలని, సమాజంలో మానవ సేవ ఎంతో గొప్ప విషయమని, తోటివారి పట్ల మానవత్వంలో వ్యవహరించి ఆపదలో ఉన్నప్పుడు చేయూత అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అనిల్, సత్యసాయి సేవా సమితి బృందం తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ భానుప్రకాశ్‌రావు


అధికారులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

## స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, నవంబరు 23,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణ స్వచ్ఛతకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో స్వచ్ఛసర్వేక్షన్ 2023లో భాగంగా స్వచ్ఛత చాంపియన్స్ కార్యక్రమాన్ని మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు పట్టణంలోని అన్ని వార్డుల్లో తడి,పొడి చెత్తలతోపాటు హానికరమైన చెత్తను వార్డుల వారీగా పూర్తి చేయాలన్నారు. అనంతరం పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న మున్సిపల్ అధికారులు సాయి ప్రణీత్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు శంకరయ్య,సిటిజన్ సంధ్యవళి, సుమలత, రాజమౌళి, రాజేశ్వరిలను కౌన్సిలర్ స్వర్ణలతోకలసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు పున్న లావణ్యసది, చిత్తారి పద్మ రవిందర్,మ్యాదరబోయిన శ్రీనివాస్, భూక్య సరోజన, జనగామ రత్నమాల, వాల సుప్రజ నవీన్‌రావు, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి,ఎండి అయూబ్,బొల్లం శ్రీలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా సేవలు మహోన్నతం

### -హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, నవంబరు 23,ప్రభాతవార్త :** శ్రీ సత్యసాయిబాబా సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని శ్రీసత్యసాయిబాబా సేవ సదనం ఆధ్వర్యంలో శ్రీసత్యసాయిబాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సత్యసాయిబాబా మానవ రూపంలో అవతరించిన భగవంతుడని,పేదవారికి ఆయన చేసిన సేవలు మహోన్నతమైనవన్నారు. ప్రతీ మనిషికి శాంతి, పరోపకారం,భక్తి మార్గంలో ముక్తిని ఏవిధంగా పొందాలో ఆయన నేర్పించారని అన్నారు. పేదలకు ఉచిత వైద్యం,విద్య అందిచి కరువు కాటాకాలను నెలవైన పుట్టపర్తిని సస్యశామలం చేశారన్నారు. ఆయన భక్తి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. అనంతర ం శ్రీసత్యసాయిపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనభరచిన హుస్నాబాద్,అక్కన్నపేట మండలాలలోని 9 ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులతో వస్త్రాలను హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీధర్, 11వ వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్‌లతో కలసి పంపిణీ చేశారు.

## చట్టాలపై విద్యార్థుల తల్లితండ్రులకు అవగాహన...

**హుస్నాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హెడ్ కానిస్టేబుల్ గంగారెడ్డి అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లితండ్రులకు మహిళల,బాల,బాలికల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ మహిళలు,విద్యార్థులు,బాల బాలికల రక్షణ కోసం పోలీస్ శాఖ షీటీమ్ పని చేస్తుందన్నారు. మండల పరిధిలో మహిళలు,బాల బాలికలు ఏదైనా ప్రమాదాలు,వేదింపులకు గురిచేస్తే వెంటనే 100,8333998699,79016 40 473 నంబర్లకు ఫోన్ ద్వార లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపద్యంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని మహిళలు తమ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు.


చట్టాలపై తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

# న్యాయవాదుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి

**గజ్వేల్, నవంబరు 23 (ప్రభాతవార్త):**

గజ్వేల్ కోర్టు ప్రాంగణంలో కొన్ని రోజులుగా న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు బుధవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సొంత నియోజకవర్గంలో దీన వ్యవస్థలో న్యాయ వ్యవస్థ సముదాయం, మౌలిక వసతులు లేక సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పడి దశాబ్దాలు అవుతున్నా నేటికి మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకబడడం విడ్డూరంగా ఉందన్నారు. సిఎం కెసిఆర్ అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, న్యాయ వ్యవస్థలో ఎటువంటి మార్పు జరగలేదన్నారు. సబ్ కోర్టు, జిల్లా కోర్టు అవసరం ఉందని, గజ్వేల్ న్యాయవాదులు సత్వర న్యాయం కోసం ఎన్నోసార్లు మన రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ దీక్షలకు సిఐటియు తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రభుత్వం స్పందించే వరకు ఊరుకునేదిలేదన్నారు. న్యాయవాదుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దువ్వల బిక్షపతి, వేణుగోపాల్, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లయ్య, కుతుబుద్దీన్, వెంకటేశం పాల్గొన్నారు.


23జీజేఎల్6: న్యాయవాదులకు సంఘీభావం తెలుపుతున్న సిఐటియు నాయకులు

### మూడవ రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్ష

గజ్వేల్ పట్టణంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సాధన కొరకు న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష మూడవ రోజుకు చేరుకుంది. రిలే నిరాహారదీక్షకు పెద్దఎత్తున ప్రజా సంఘాలతో పాటు సిఐటియు, బిజెపి వివిధ నాయకులతో పాటు హైకోర్టు సీనియర్ న్యాయవాది కొట్టాల యాదగిరి సంఘీభావం తెలుపుతున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారధిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, గజ్వేల్ సబ్ డివిజన్‌లో సబ్ కోర్టు, జిల్లా కోర్టు మంజూరుచేసి ప్రభుత్వం చిత్తశుద్దిని నిరూపించుకోవాలన్నారు. గజ్వేల్ పట్టణంలో అన్ని అధికారిక కార్యాలయాలు ఉన్నప్పటికీ న్యాయ వ్యవస్థ కొరకు నూతన కోర్టులు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్‌కోర్టు, జిల్లా కోర్టును మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బాలముకుందరెడ్డి, కాశిప్రసాద్, గడీల శ్రీనివాస్, ఎన్నెల్లి స్వామి, అరుణ్‌కుమార్, హరికృష్ణ, నర్సింలు, ప్రశాంత్, సుదర్శన్, నరేష్‌చారి, అబ్దుల్‌గఫార్, ఎల్లంరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

## ఇంటర్ బోర్డు, ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లే పాము కాటుకు గురైన విద్యార్థి

**చిన్నకోడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఇంటర్ బోర్డు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వలన సెకండ్ ఇయర్ విద్యార్థిని పాము కాటుకు గురైందని పిడిఎస్‌యు విద్యార్థి నాయకులు ఆరోపించారు. బుధవారం చిన్నకోడూరు జూనియర్ కాలేజీని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సంఘటనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రధానకార్యదర్శి విద్యానాథ్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు అధికారులు, ప్రిన్సిపల్ నిర్లక్ష్య ధోరణి వలనే సెకండ్ ఇయర్ విద్యార్థిని పాము కాటుకు గురైందని పది నిమిషాలు ఆలస్యం అయితే విద్యార్థిని ప్రాణాలకే ప్రమాదం అయ్యేదని డాక్టర్లు చెప్పారని గుర్తు చేశారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. పాములు, తేళ్లు తిరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు భయాందోళనలలో కాలేజీలకు వస్తున్నారని తెలిపారు. ఎన్నిసార్లు చెప్పిన ఫలితం శూన్యమన్నారు. తక్షణమే జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పేరుకుపోయిన, పెరిగిన పిచ్చిమొక్కలను తొలిగించి శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సందీప్, ప్రణయ్‌కుమార్, హిమంత్, కృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి


మాట్లాడుతున్న ఏసిపి రమేష్

**రాయపోల్, నవంబరు 23, ప్రభాతవార్త :** రాయపోల్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం గజ్వేల్ ఏసిపి రమేష్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఎస్ఐ షేక్ మహబూబ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులో పోలీసులు ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. ప్రజల జీవనశైలితో పాటు నేరాల స్వరూపం కూడా మారుతుందని, నేటి జీవన చిత్రంలో ఆన్లైన్ మోసాలు సర్వసాధనం అయ్యాయని ఎవరో ఒకరూ ఏదో సమయంలో మోసాలకు గురవుతున్నారన్నారు. అటువంటి నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పని చేయని సీసీ కెమెరాలు వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ కమలాకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ

**బెజ్జంకి, నవంబర్ 23, ప్రభాతవార్త :** చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ నరేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అదర్శ పాఠశాలలోని విద్యార్థులకు పోలీసు శాఖ అధ్వర్యంలో మహిళల రక్షణ చట్టాలు, వాటిని ఏ విధంగా సద్వినియోగించుకోవాలి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, విద్యార్థుల రక్షణ కోసం షీ టీమ్స్ పోలీసులు పని చేస్తున్నారన్నారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకుగానీ శారీరకంగా, మానసికంగా హింసించిన ఫోటోలు మార్ఫింగ్ చేసి వేధి ంపులకు గురి చేసినా వెంటనే తెలిపితే వారిని వెంటనే పట్టుకొని మైనర్లుగా ఉంటే కౌన్సిలింగ్ ఇవ్వడం మేజర్లుగా ఉంటే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్, షీ టీమ్స్, అన్‌లైన్ మోసాలు, బాల్య వివాహాలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర అంశాలు సంబంధిత చట్టాలపై విద్యార్థినిలకు వివరించారు. ఏదైనా అవసరం ఉంటే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూం 8333998699 లేదా షీ టీమ్ వాట్సాప్ 7901640473 పోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట షీ టీమ్ ఇంచార్జి ఎఎస్ఐ ముజీబ్, మహిళ కానిస్టేబుళ్లు పద్మ, సంగీత, కానిస్టేబుల్ స్వామి, ప్రకాష్, అదర్శ పాఠశాల ప్రిన్సిపల్ హరజిత్‌కౌర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి మహాసభను విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి


తిమ్మక్కపల్లిలో ఏఐటీయూసి గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రాయపోల్, నవంబరు 23, ప్రభాతవార్త :** ఈ నెల 27, 28, 29న యాదగిరిగుట్టలో జరిగే ఏఐటీయూసి రాష్ట్ర మూడవ మహసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి అన్నారు. బుధవారం తిమ్మక్కపల్లిలో ఏఐటీయూసి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేఖ విధానాలను అరికట్టాలని ఈ మహసభలో తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. మహసభలను మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హమాలీ భవన, గ్రామ పంచాయితీ కార్మికులు దుర్గయ్య, రాజయ్య, మల్లయ్య, నరసింహారావు, నర్సింలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర పాఠశాల విద్యార్థినికి కరాటేలో బంగారు పతకం

**జగదేవ్‌పూర్, నవంబరు 23 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని మాలవిక ఇటీవల హైద్రాబాద్‌లో నిర్వహించిన 36వ చోటాకాన్ జాతీయ కరాటే ఛాంపియన్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గుర్జకుంట రామస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల ఆత్మరక్షణకు కరాటే శిక్షణ ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థిని చదువుతో పాటు వ్యాయామ విద్యను నేర్చుకోవాలని అన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నాలుగు రాష్ట్రాల నుండి సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొనగా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని బంగారు పతకం సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థినిని పాఠశాల తరపున అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోషిజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థిని మాలవికను అభినందిస్తూ ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం


హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

## బ్యాంకుల సేవలను వినియోగించుకోని ప్రజలు ఆర్థికంగా ఎదగాలి : చింతా ప్రభాకర్

**సదాశివపేట, నవంబర్ 23, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలో నూతనంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచ్‌ను బుధవారం రాష్ట్ర చేనేత సహకార అభివృద్ధి చైర్మన్ చింతప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల యొక్క సేవలు ప్రజలకు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోపగపడుతుందన్నారు. చిన్నచిన్న వ్యాపారులు కూడా బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలన్నారు. బ్యాంక్ సర్కిల్ హెడ్ వీర్‌రాజ్ విన్నాకోట బ్రాంచ్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు అంజయ్య, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ అమరేందర్‌రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తి సాగుతో ఉపయోగాలు

ఎడిఎ మనోహర

**సదాశివపేట, నవంబర్ 23, ప్రభాతవార్త:** సదాశివపేట మండల పరిధిలోని ముభారక్‌పూర్ గ్రామంలో నూజివీడు సీడ్స్‌వారి అధ్వర్యంలో బుధవారం క్షేత్ర దినోత్సవం సందర్భంగా ఎన్‌సిఎస్ యం88 బిటి2 పత్తిసాగు ఫీల్డ్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎడిఎ మనోహర మాట్లాడుతూ మొక్కల సంఖ్య సాధారణ పద్దతిలో ఎకరాకు 2200నుండి 2500ల మొక్కలు ఎకరాకు ఐదు ప్యాకెట్లు వేస్తే సాధారణ దిగుబడి వస్తుందన్నారు.సాధారణ పద్దతిలో కంటే మూడు వంతుల దిగుబడి పెరుగుతుందన్నారు. సాధారణ పద్దతిలో ఎరువులు పురుగు మందులు వాడుకొనుట అదనంగా పెట్టుబడి ఉందన్నారు. ఈ క్షేత్ర దినోత్సవంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మండల అధికారి అనిత, ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, ఆత్మకమిటి డైరెక్టర్ కృష్ణగౌడ్, సర్పంచ్ శివాణి, ఎఈఓ కళ్యాణ్‌దాస్, నూజివీడు కంపెనీ యాజమాన్యం పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, నవంబరు 23, ప్రభాతవార్త:** తండ్రిని కోల్పోయిన మండలంలోని బసంత్‌పూర్ గ్రామ సర్పంచ్ సంజీవ్ కుటుంబాన్ని బుధవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పరామర్శించారు. సర్పంచ్ సంజీవ్ తండ్రి సంగప్ప తిరిగిరాని లోకాలకు చేరిపోయనట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే బసంత్‌పూర్ గ్రామంలోని సర్పంచ్ సంజీవ్ గృహానికి చేరుకుని సంగప్ప పార్థీవ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు పీటలర్‌రాజు, కల్బేమల్, మామిడ్గి గ్రామాల సర్పంచులు మహిపాల్, చంద్రన్న, జహీరాబాద్ మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్‌కుమార్, నాయకులు రత్నం తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎంపిపి ఆర్థిక సహాయం


ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందచేస్తున్న ఎంపిపి

**సంగారెడ్డి, నవంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని జంగంపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపిపి అధ్యక్షులు రవీందర్‌గౌడ్ తన వంతుగా 1లక్ష 70వేల రూపాయలను విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గంగు రమేష్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలక్పల్ల సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, కొడకంచి మాజీ ఎంపిటిసి సభ్యులు వడ్డే కృష్ణ, జంగంపేట సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**పటాన్‌చెరువు, నవంబరు 23, ప్రభాతవార్త:** గీతం బిజినెస్ స్కూల్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో లక్ష్య పేరిట ఈ నెల 9, 10, 11వ తారీఖులలో నిర్వహించిన అంతర్ కళాశాల క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బుధవారం బహుమతులు అందచేశారు. క్రికెట్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ లాంటి పోటీలను నిర్వహించగా, బాలికలకు త్రోబాల్, బాలురకుఫుట్ ఫుట్‌బాల్, వాలీబాల్ పోటీలను ప్రత్యేకంగా నిర్వహించారు. బాలబాలికలకు 100, 200, 400 మీటర్ల మెరుపు పరుగు, షాట్ పుట్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చాటిన బాల, బాలికలకు బుధవారం బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో జీఎస్‌బీ డైరెక్టర్ ప్రొఫెసర్ కరుణా కర్ బి, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణ చౌదరి,స్టూడెంట్ లైఫ్ సీనియర్ మేనేజర్ సమీర్ ఖాన్, క్రీడా పోటీల సమన్వయకర్త డాక్టర్ ఎన్ రూపలతలు పాల్గొని విజేతలకు బహుమతులు అందించి అభినందించారు.

## టిఆర్‌ఎస్‌లో చేరిన బిజెపి జిల్లా కార్యదర్శి పోషయ్య


కండువాలువేసి పార్టీలో ఆహ్వానిస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, నవంబర్ 23, ప్రభాత వార్త:** బిజెపి సిద్దిపేట జిల్లా కార్యదర్శి నిమ్మ పోషయ్య బుధవారం మొదటి వార్డు కౌన్సిలర్ నిమ్మ రజితయాదగిరి ఆధ్వర్యంలో మెదక్ ఎంపి, టిఆర్‌ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టిఆర్‌ఎస్ పార్టీలో చేరడం జరిగింది. బిజెపి నాయకులు నిమ్మ పోషయ్య, పెద్ది రవిలకు గులాబి కండువ కప్పి టిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసే టిఆర్‌ఎస్ పార్టీలోకి బిజెపి నాయకులు వస్తున్నారన్నా రు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కేవలం టిఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బానాల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ గుండెల్లి ఎల్లా రెడ్డి, టిఆర్‌ఎస్ నాయకులు సోమరపు స్వామి, సంగెపు ప్రభాకర్, గోనె మధు, ఇస్తారిగల్ల చెరణ్ తేజా, చింతల ప్రభాకర్, ఆస బాబు, నాయకులు ఉన్నారు.

### క్యాన్సర్ కేర్ కేంద్రంగా అభివృద్ధి చేయనున్న ప్రభుత్వం

క్యాన్సర్ రోగులకు అత్యాధునిక చికిత్సా పద్ధతులను అందుబాటులోకి తీసుకురావడంతోపాటుగా వారికి చేరువలో ఆ సేవలను అందించడమే లక్ష్యంగా క్యాన్సర్ చికిత్స కోసం తిరుపతిఅతి ప్రధానమైన కేంద్రంగా నిలుపడాన్ని ఏపీ ప్రభుత్వంలక్ష్యంగా చేసుకుంది. ఈ దిశగా అతి ప్రధానమైన ముందడుగు వేస్తూ అత్యాధునిక క్యాన్సర్‌కేర్ కేంద్రంగా బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీను ప్రారభించింది. ఈ సందర్భగా ఏపీ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖల మంత్రి విడదల రజని మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో రోగి కేంద్రీకృత క్యాన్సర్ ఇనిస్టిట్యూను సృష్టించడం లక్ష్యంగా చేసుకున్నామన్నారు.

# యాక్సిస్ ఎటిఎం ధ్వంసం కేసును ఛేదించిన పోలీసులు

**-సిద్దిపేట జిల్లా ఏసీపి చల్లా దేవారెడ్డి**


నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడిస్తున్న పోలీస్ అధికారులు

**దుబ్బాక, నవంబర్ 23, ప్రభాత వార్త:** గత ఆదివారం గుర్తు తెలియని దుండగులు దుబ్బాకలోని యాక్సిస్ ఎటిఎంను ధ్వంసం చేసిన కేసును దుబ్బాక పోలీసులు 24 గంటల్లో ఛేదించి పులవురిచే శబాష్ అనిపించుకున్నారు. బుధవారం దుబ్బాక సిఐ కార్యాలయంలో ఏర్పాటే చేసిన మీడియా సమావేశంలో ఏసీపి చల్లా దేవారెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. దుబ్బాక పట్టణ కేంద్రానికి చేందిన బండి నరేష్, పర్స కర్ణకర్ అనే ఇద్దరు వ్యక్తులు సులబంగా డబ్బు సంపాదించాలనే దురాశతో యాక్సిస్ ఎటిఎం మిషన్‌ను పగలగొట్టి అందులోని సొత్తును చోరి చేయాలని పథకం వేశారు. అందులో భాగంగానే యూటుబ్‌లో వీడియోలు చూసి ఎటిఎం మిషన్‌ని పడల గొట్టారు. అందులోని డబ్బులు దొంగిలించడం సాధ్యం కాకపోవడంతో ధ్వంసం చేసిన ఏటిఎం మిషన్ సామాగ్రిని, దానిని పగుల గొట్టడానికి వినియోగించిన పరికరాలను దుబ్బాక ఎదుల్ల చెరువులో పడేశారు. సిఐ మున్నూరు కృష్ణ సూచనలతో ఎస్ఐ బత్తుల మహేందర్, క్రైమ్ పార్టీ టీం, కానిస్టేబుల్లు రాంజీ, సాయికృష్ణ, రాజి రెడ్డి, ప్రవీణ్‌లు రెండు వేరు వేరు బృందాలుగా ఏర్పాడి సీసీ కెమెరాల సహాయంతో దుండగుల కదలికలను పరిశీలించి చాకచక్యంతో నిందితులైన బండి నరేష్, పర్స కర్ణకర్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా ఏటిఎం ధ్వంసానికి పాల్పడింది తామేనని ఒప్పుకున్నారు. దీంతో వారి ఇరువురిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కి తరలించడం జరిగిందని తెలిపారు. ఏటిఎం ధ్వంసానికి వాడిన పరికరాలను, ద్విచక్ర వాహనాన్ని స్వాధినం చేసుకున్నామన్నారు. 24 గంటల్లోనే నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఏసీపి దేవారెడ్డి ప్రత్యేకంగా అభినంధించారు.

## నిర్మాణ పనుల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 23, ప్రభాతవార్త:** నిర్మాణ పనుల్లో కార్మికుల భద్రత ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సూ చించారు. గత కొద్ది రోజుల క్రితం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా చేపడుతున్న నిర్మాణ పనుల్లో స్లాబ్ కూలి ప్రమాదవశాత్తు శేఖర్ అనే కార్మికుడు మృతి చెం దారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించిన అనంతరం, 15 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించేందుకు వారు అంగీకరించారు. ఈ మేరకు బుధవారం మృతుడు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా నష్టపరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణపనుల్లో కార్మికుడి మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్ యాదవ్, మాజీ కార్పరేటర్ పుష్పనగేష్ యాదవ్, మాజీ కార్పరేటర్ అంజయ్య యాదవ్, టిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, స్థానిక టిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మునిపల్లి మహిళా ప్రజాప్రతినిధులు


మంత్రి హరీష్‌రావును కలిసిన మండల మహిళా ప్రజాప్రతినిధులు

**సంగారెడ్డి, నవంబర్ 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్ రావును సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మునిపల్లి మండల మహిళా ప్రజాప్రతినిధులు బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మునిపల్లి మండల జెడ్పిటీసీ పైతర మీనాక్షిసాయికుమార్, ఎంపీపీ శైలజాశివశంకర్ లతో పాటు మునిపల్లి మండలానికి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో కలసి మంత్రిని కలిసి పూలగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం మంత్రి సూచనతో సిద్దపేట మున్సిపల్ చైర్మన్ రాజనర్స్ తో కలిసి సిద్దిపేటలో పర్యటించి కోమటి చెరువు తదితర అభివృద్ధి పనులను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంతం మన తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలోనే ఆదర్శ ప్రాంతంగా అభివృద్ధి చెందిందని ప్రతి అభివృద్ధి పనిలో హరీష్ రావు ఆలోచన విధానం వారి శ్రమ కనిపించిందని, ప్రతి ఒక్కరూ మంత్రి హరీష్ రావును ఆదర్శకంగా తీసుకుని అభివృద్ధి వైపు ప్రయానించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు లక్ష్మీనాగేష్, స్వప్న భాస్కర్, సర్పంచ్‌లు కీర్తి కుమారి, సంగీతరమేష్, స్వప్న శశికుమార్, శివజ్యోతిబసంతి, విమలమ్మ, బసమ్మ, బిందు రామకృష్ణ, స్వప్నభాస్కర్, అనితపాండు, యాదమ్మఅశోక్, అరుణవిశ్వనాథం లు పాల్గొన్నారు.

## కల్తీ పిచికారీ మందులు అమ్మితే కఠిన చర్యలు

ఎంఏఓ ప్రవీణ్ చారి


ఫర్టిలైజర్ దుకాణంలో పిచికారి మందును పరిశీలిస్తున్న ఎంఏఓ ప్రవీణ్ చారి

**కంగ్టి, నవంబర్ 23, ప్రభాతవార్త:** కంగ్టి గ్రామంలోని ఆయా ఎరువుల దుకాణాలను బుధవారం నాడు కంగ్టి మండల ఎంఏఓ ప్రవీణ్ చారి తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణంలోని పురుగల మందుల నిల్వల గురించి, అలాగే మందులపై ఉన్న ముగింపు తేదీలను పరిశీలించారు. మార్కెట్‌లో బ్యాన్ చేసిన పురుగుల మందులను విక్రయించవద్దని ఆయన హెచ్చరించారు. అలాగే రైతులకు కంది పంట పూతకు, మొక్కజొన్నకు, శెనిగ పంటలను పరిశీలించి, తదుపరి మందులు ఇవ్వాలని అన్నారు. ఫర్టిలేజర్ దుకాణాలలో నోటీస్ బోర్డు, స్టాక్ రిజిస్టర్, ఏడీ, ఎంఏఓ ల చరవాణి నెంబర్లను ఖచ్చితంగా ఉండాలని తెలిపారు.

## ముగిసిన కార్తీక మాసం రుద్రాభిషేకం పూజలు

**న్యాల్‌కల్, నవంబరు 23, ప్రభాతవార్త:** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని హద్నూర్ గ్రామంలో నెల రోజుల పాటు గ్రామంలోని ఆంజనేయస్వామి వారి ఆలయంలో కొలువున్న శివలింగానికి రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు శివమూర్తిస్వామి, సిద్దయ్యస్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా గ్రామ భక్తులు నిత్యం రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు. అక్టోబరు 26వ తేదీ నుంచి నవంబరు 23వ తారీఖు వరకు గ్రామానికి చెందిన భక్తులు నిత్యం తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసంలో ఉదయం 6గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభం కావడంతో గ్రామం శివనామస్మరణతో మార్మోగిందని చెప్పవచ్చు. కార్తీక మాసంలో గ్రామంలో రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది. పూజా కార్యక్రమాలకు ఎలాంటి విఘ్నాలు కలగుకుండా ఆలయ కమిటి అధ్యక్షులు డప్పూర్ సంగారెడ్డి, గౌరవ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ మాతంశెట్టి వీరమణి రాజ్‌కుమార్, కమిటి సభ్యులు తమ వంతు సహకారం అందచేశారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**మనూర్, నవంబరు 23, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని రాయిపల్లి, బోరంచ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో సాగిన పోటీల్లో ఆయా పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వ్యాస రచనలు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శి వై పండరిలు మాట్లాడుతూ ఈ నెల 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయా పాఠశాలల్లో మంగళ, బుధ వారాల్లో విద్యార్థులకు వ్యస రచన పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవా సమితి రాష్ట్ర కమిటి సభ్యులు బైండ్ల కృష్ణ, ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బీంసేనా, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు నర్సింలు, మనూర్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


ఆలయాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, నవంబరు 23, ప్రభాతవార్త:** ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు అని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జెపి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి ఆలయ, గాలి గోపురం, శాంతి నగర్ కాలనీలో నిర్మిస్తున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా నిర్మించే ఆలయాలకు, ఆలయాల పునరుద్దరణకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రతి వ్యక్తి నిత్యం కొంత సమయాన్ని ఆధ్యాత్మికత కెసం కేటాయించాలని, పనుల ఒత్తిడికి లోనుకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, టిఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ టిఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు స్వామికి ఎంపి పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపి ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, నవంబర్ 23, ప్రభాత వార్త:** దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామ టిఆర్‌ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు గూడూరి స్వామి మాతృమూర్తి లక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం స్వామిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట జడ్పిటిసి కడతల రవిందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, గ్రామ టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నాయకులు బకి2 వెంకటయ్య, బండారి రాంచంద్రం, సంజీవరెడ్డి, యాదగిరి, గౌటి రవి, నాయకులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎంపి

**దుబ్బాక, నవంబర్ 23, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నట్టు బిజెపి పాలిత రాష్ట్రాల్లో కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ వంటి సంక్షేమ పథకాలు ఇస్తూన్నారా అని మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా టిఆర్‌ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డిప్రశ్నించారు. బుధవారం దుబ్బాక మున్సిపల్ పరిధి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండల వ్యాప్తంగా మంజూరైన 130 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. అనంతరం పట్టణంలో దుంపలపల్లి వార్డులో మున్సిపల్ వైస్ ఛైర్మన్ అధికం సుగుణబాలకిషన్ గౌడ్, ఇల్లందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డులోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స పొంది కొలుకున్న పలు కుటుంబాలకు సిఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి ఛైర్ పర్సన్ రోజాశర్మ, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, వైస్ ఛైర్ పర్సన్ అధికం సుగుణబాలకిషన్, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతల రవిందర్ రెడ్డి, తహశీల్దార్ ఎండి సలీం, డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఆత్మకమిటి ఛైర్మన్ బాస్కర చారి, పిఎసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు భూంపల్లి మనోహర్ రావు, రాజమౌళిపంతులు, టిఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, వార్డు కౌన్సిలర్లు, గ్రామాల సర్పంచులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సప్తహా ఉత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం

**న్యాల్‌కల్, నవంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని మల్గి గ్రామ శివారులోని శ్రీ నవనాథ సిద్దలింగేశ్వర ఆలయంలో కొనసాగుతున్న సప్తహా భజన కార్యక్రమాలకు హాజరు కావాలని ఆలయ కమిటి బాధ్యులు గ్రామ సర్పంచ్ మారుతియాదవ్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను కలుసుకుని ఆహ్వాన పత్రాలను అందచేశారు. బుధవారం ఆలయ కమిటి అధ్యక్షులు సిద్దారెడ్డి, కమిటి బాధ్యులు నర్సారెడ్డి, విఠల్, ఎన్కతల నర్సింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు శ్రీపతి శివానంద, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి, మల్గి సర్పంచ్ మారుతి యాదవ్‌లు ఎమ్మెల్యే తనయుడు మిథున్‌రాజ్, మండల టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మండల ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ తనయుడు రత్నంలను ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రాలను అందచేశారు. ప్రముఖులు ఉత్సవాలకు హాజరయ్యేందుకు సానుకూలంగా స్పందించినట్లు ఆలయ కమిటి అధ్యక్షులు సిద్దారెడ్డి పేర్కొన్నారు.


కేతకి ఆలయంలో దైవదర్శనానికి బారులు తీరిన భక్తుల దృశ్యం

## కేతకి ఆలయంలో భక్తుల సందడి

**-పూజలు చేసిన హుమ్నాబాద్ ఎమ్మెల్యే రాజశేఖర్ పాటిల్**

**ఝరాసంగం, నవంబర్ 23, ప్రభాతవార్త:** దక్షిత కాశీగా భక్తులచే నిత్య పూజలందుకుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయం బుధవారం భక్తులతో సందడిగా మారింది. కార్తీక మాసం చివరి రోజు, అమావాస్య పర్వదినాన్ని పురష్కరించుకుని సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి పార్వతీదేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి కర్ణాటకలోని హుమ్నాబార్ ఎమ్మెల్యే రాజశేఖర్‌పాటిల్ తన అనుచరులు, కుటుంబ సభ్యులతో ఆలయానికి చేరుకుని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయంలో జంగములు బసయ్యస్వామి, సంగయ్య స్వామి, మల్లికార్జున స్వామి, వీరేశం స్వామి, సిద్దుస్వామిలు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురష్కరించుకుని ఆలయ ఆవరణలోని పొగడ చెట్టు కింద మహిళలు దీపాలను వెలిగించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు దర్శనానికి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి బాధ్యులు, అధికారులు, అర్చకులు, సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు.

## నూతన కార్యావర్గం ఏకగ్రీవంగా ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

**హత్నూర నవబంబరు 23,ప్రభాతవార్త:** హత్నూర మండలం రెడ్డిఖానాపూర్ గ్రామ మత్స్య పారిశ్రామి సహకార సంఘం రెడ్డిఖానాపూర్ సొసైటి నూతన కార్యావర్గంను బుదవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి జూనియర్ ఇన్స్‌పెక్టర్ నవీన్‌కుమార్ తెలిపారు. అధ్య క్షులుగా లక్ష్మయ్య,ఉపాధ్యక్షులుగా ఆశోక్,కార్యాదర్శిగా రవీందర్, డైరెక్టర్లుగా యాదయ్య రవీందర్,వినీత్, విరేశం, విష్ణువర్ధన్,అంజనేయులు ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. ఎన్నికల సందర్భంగా సంఘం సభ్యులు, గ్రామస్థులు హాజరయ్యారు.

## దాడిచేసిన ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలి

**టిఎస్‌టియుటిఎఫ్ డిమాండ్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 23, ప్రభాతవార్త:** గురుకుల కళాశాల ప్రిన్సిపల్‌పై, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి చేసిన దౌర్జన్యాన్ని టిఎస్‌యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ, టిఎస్‌యుటిఎఫ్‌ఎంజెపి గురుకుల ఉపాధ్యాయుల విభాగం రాష్ట్ర కమిటీలు బుధవారం ఒక ప్రకటనలో ఖండించాయి. విధులలో ఉన్న ప్రభుత్వ అధికారిపై భౌతికదాడికి దిగడంతో పాటు అనాగరిక భాషలో దుర్భాషలాడిన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంబపురం అశోక్, సాయిలు డిమాండ్ చేశారు.

## గుండెపోటుతో వార్డు మెంబర్ మృతి

**అల్లాదుర్గం, నవంబర్ 23, ప్రభాతవార్త:** గుండెపోటుతో వార్డు మెంబర్ మృతిచెందిన ఘటన అల్లాదుర్గం మండలం బైరన్‌దిబ్బ గ్రామంలో చోటుచేసుకుంది. కుంటుబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బైరన్‌దిబ్బ గ్రామానికి చెందిన ముప్పారం యాదగిరి వయస్సు (26), ఒకటో వార్డు మెంబర్ మధ్యాహ్నం గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. మృతునికి రెండేళ్ల క్రితం వివాహం జరిగిందని భార్య గర్భవతిఅని, యాదగిరి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యాదరిగి మృతిపట్ల గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ, గ్రామస్థులు, స్నేహితులు, బందువులు, శ్రేయోభిలాషులు సంతాపాన్ని తెలియజేశారు.

## తాళాలు పగుళగొట్టి ఇంట్లో చోరీ

**- 20వేల నగదు, 15 తులాల బంగారు ఆభరణాలు అపహరణ**


పట్టణంలో దొంగతనం జరిగిన ఇల్లు దృశ్యం

**హుస్నాబాద్,నవంబరు23,ప్రభాతవార్త :** పట్టణంలోని హనుమాన్‌నగర్ ప్రాంతంలోని ఒక ప్రయివేట్ డిగ్రీ కళాశాలలోని గజ్జెల శ్రీనివాస్ ఇంటిలో సాయంత్రం చీకటి పడకముందే వెలుగు సమయంలోనే దొంగలు తాళాలు పగుళకొట్టి ఇంటిలోని నగదును బంగారు ఆభరణాలను దోచుకెళ్ళిన సంఘటనచోటుచేసకుంది.బుదవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఈ దొంగతనం జరిగిందని ఇంటి తాళం పగులపొట్టుకుని ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ప్రవేశింయారని పోలీసులు చెబుతున్నారు. దొంగతనం సమయంలో దొంగలు కారం పొడి చల్లి దొంగతనానికి పాల్పడినట్లు సమాచారం.విషం తెలిసిన పోటీసులు క్లూస్‌టీంను రప్పించి దర్యాప్తు చేస్తున్నారు.

## కరెంటు బిల్లులు సకాలంలో చెల్లించాలి

**నాగల్‌గిద్ద, నవంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని విద్యుత్ ఏఇ అశో క్‌రెడ్డి వినియోగదారులకు సూచించారు. బుధవారం మండలంలోని ముక్తా పూర్, షాపూర్, కరస్‌గుత్తి తదితర గ్రామాల్లో సంచరిస్తూ విద్యుత్ బిల్లుల ను సకాలంలో చెల్లించి సంస్థ మనుగడకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని వినతి చేశారు. ఏఇ వెంట విద్యుత్ సిబ్బంది ఈరుగొండ, శాంసంగ్, సురేష్, దత్తు తదితరులు ఉన్నారు.

### అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయంలో డిగ్రీ ప్రవేశానికి ఆహ్వానం

నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం ప్రవేశపెట్టిన 4 సం డిగ్రీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తూ అజీమ్ ప్రేమ్‌జి విశ్వవి ద్యాలయం ప్రవేశ ప్రకటన విడుదల చేసింది. ప్రేరణ సామాజిక స్పృహ స్వీయఅభ్యసనా సామర్థ్యం కలిగి ప్రతిస్పందించే స్వభా వంకల యువతీయువకులను తయారు చేయాలనే లక్ష్యంతో సదుద్దేశ్యంతో తలపెట్టిన కార్యక్రమం ఇది. ఇందులో నాలుగు ప్రధాన భాగములు కలవు. కఠినమైన అభ్యర్థులు ఎంచుకున్న ప్రధాన పాఠ్యాంశం. భోపాల్‌శాఖ అజీమ్ ప్రేమ్‌జి విశ్వవిద్యాలయం సం బంధిత అనుమతులకు లోబడి ఈ 2023 సం ప్రారంభమగును. ఈ విద్యాలయం పట్టా, స్నాతకోత్తర పట్టా విద్యను అందించనుంది. అభ్యర్థులు విశ్వవిద్యాలయ వెబ్‌సైడ్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.